


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 141 | ఆదివారం 29 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 141 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 SUNDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00

## మహిళలకు ఉచిత బస్సు' పథకంపై కసరత్తు



అమరావతి, జూన్ 28 : ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి :**

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్ధత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం :**

'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు :**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే :**

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## పెనుకొండలో ఇంటింటికీ కుళాయిలతో తాగునీరు



పెనుకొండ:అమృత్ 2.0 పథకంలో భాగంగా పెనుకొండ పట్టణంలో రూ.100 కోట్లతో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రూ.5 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించనున్నామన్నారు. మరో రూ.2 కోట్లతో పెనుకొండ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయడంతో పాటు పరికరాలు అందజేయనున్నామని ఆమె తెలిపారు. పెనుకొండ పట్టణంలో రూ.1.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రూ.62 లక్షలతో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ కు ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. పేదలకు మూడు పూటలా కడుపు నింపాలన్న సదుద్దేశంతో అన్న ఎన్టీఆర్ పేరు మీద 2014–19లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. తరవాత వచ్చిన జగన్ రెడ్డి ఆ క్యాంటీన్లను మూసివేశాడన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా మరికొన్ని అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. దీనిలో భాగంగా రూ.62 లక్షలతో పెనుకొండలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**కోట బొమ్మాళి,:**కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోట బోమ్మాళి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.4.52 కోట్లతో శంకుస్థాపన, ప్రారంభోత్సం చేశారు. అన్నా క్యాంటీన్ రూ. 61 లక్షలతోశంకుస్థాపన చేశారు. అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మణం కోసం రూ. 20 లక్షల అంచనాతో శంకుస్థాపన,సీసీ రహదారి రూ. 9 లక్షలతో శంకుస్థాపన చేశారు. రూ.30 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన, షాపింగ్ కాంప్లెక్స్ రూ.60 లక్షలతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 1.8 కోట్లతో ఉపఖజాన శాఖభవనం ప్రారంభించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలికోన్నతపాఠశాల, అనుభంద బాలికల వసతిగృహం అదనపు గదులను రూ. 1.94 కోట్లతో ప్రారంభించారు. సందర్భంగా మంత్రి గత ప్రభుత్వం గ్రామాలుఅభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ఆర్డీవో కృష్ణమూర్త, తెదేపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## ఎయిరిండియా విమాన ప్రమాదం..
## దర్యాప్తు అధికారికి 'ఎక్స్' కేటగిరీ భద్రత



దిల్లీ: అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటన పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోప్రత్యేక బృందం దర్యాప్తు కొనసాగుతోంది.అయితే, ఈ బృందానికి నేతృత్వం వహిస్తోన్న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్‌కు ముప్పు పొంచి ఉన్నట్లు నిఘా సంస్థ అంచనా వేసింది. దీంతో ఆయనకు కేంద్రం భద్రతను పెంచింది.ఏఏఐబీ డీజీ యుగంధర్‌కు ఇక నుంచి 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాలు శనివారం వెల్లడించాయి. జూన్ 16 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు పేర్కొ న్నాయి. దీని ప్రకారం.. ఆయనకు సీఆర్పీఎఫ్ కమాండోలతో రక్షణ కల్పిస్తున్నారు.జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటి రోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణా ల్లోనే కుప్పకూలిపోయింది. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకే ఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మృతిచెందారు. ఇక, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు మృతిచెందారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 270 పైనే ఉన్నట్లు గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది.

## 'రా' చీఫ్‌గా పరాగ్ జైన్..
## ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర!



న్యూఢిల్లీ : భారత విదేశీ గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ తదుపరి చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు.1989 పంజాబ్ కేడర్‌కు చెందిన ఆయన.. జులై 1న ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30న ముగియనుండడంతో తదుపరి అధిపతిగా పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.నిఘా విభాగంలో 'సూపర్ డిటెక్టివ్'గా పేరున్న పరాగ్ జైన్ ఎన్నో కీలక ఆపరేషన్లకు నేతృత్వం వహించారు. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లోనూ కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. పీవోకేతోపాటు పాకిస్థాన్‌లో అనేక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసేందుకు కొన్ని నిమిషాలే పట్టినప్పటికీ.. ఈ కచ్చితమైన లక్ష్యాలను సాధించేందుకు మన నిఘా విభాగం కొన్నేళ్ల పాటు గ్రౌండ్‌వర్క్ చేసింది. ఇందులో జైన్ ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిసింది. 2021లో పంజాబ్‌లో డీజీపీ ర్యాంక్ పొందిన జైన్.. డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లోకి వచ్చారు.

## ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు: మంత్రి నిమ్మల



పాలకొల్లు: ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జగన్ ఐదేళ్ల పాలన ఎలా ఉందో ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని విమర్శించారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి నిమ్మల.. జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నిచోట్లా దోచేసి.. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన చరిత్ర జగన్‌దని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఆయన గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం ఈ శతాబ్దపు విడ్డూరమని ఎద్దేవా చేశారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడిని..
## ఖండించిన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం




అమరావతి: హైదరాబాద్‌లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై శనివారం చోటుచేసుకున్న దాడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారించారని ఆరోపిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలయంపై దాడికి దిగారు. ఈ దాడిలో కార్యాలయం అద్దాలు, ఫర్నిచర్, స్టూడియోను ధ్వంసం చేయడంతో పాటు, ఆఫీస్ వెలుపల నిలిపిన వాహనాలను కూడా పగులగొట్టారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహా న్యూస్ సిబ్బందిపై కూడా కొందరు దాడికి పాల్పడ్డట్టు సమాచారం.ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు ఎలాంటి స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. మీడియా సంస్థలపై దాడి చేయడం అత్యంత దారుణమైన చర్యగా అభివర్ణించారు. బెదిరింపులు, బలవంతపు చర్యలతో మీడియా స్వేచ్ఛను ఆపాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అని స్పష్టం చేశారు. ఈ ఘటనతో మహా న్యూస్ యాజమాన్యం, సిబ్బంది, జర్నలిస్టులకు ఆయన తన పూర్తి సంఘీభావం ప్రకటించారు.అలానే ఈ దాడిపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా రియాక్ట్ అయ్యారు. "మీడియా సంస్థలు ప్రసారం చేసే కథనాలపై అభ్యంతరాలు ఉంటే, వాటిని వ్యక్తీకరించేందుకు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాలు న్నాయన్నారు. కానీ నేరుగా భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత గర్హనీయమైన చర్య" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, మీడియా గొంతు నొక్కే యత్నాలను ఏ ఒక్కరూ సహించకూడదని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం స్పందించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ ఘటన రాజకీయ, మీడియా వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. పత్రికా స్వేచ్ఛకు గౌరవంగా, ప్రభుత్వ వ్యవస్థలు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మీడియా మిత్రులకు రైల్వేపాస్ లు పునరుద్ధరింపచేయండి...



రాయల్ జుర్నలిజం(బాపట్ల) జూన్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొందిన మీడియా మిత్రులకు రైల్వే పాస్ లు మంజూరు చేయించాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల సురేష్ కోరారు. జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు మీడియా మిత్రులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోశాధికారి బుర్ర ఆంజనేయులు మాట్లాడుతూ ఆయా పత్రికల,మీడియా సంస్థలలో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులకు కొవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైల్వే పాసులను రద్దు చేసింది అన్నారు. కేవలం ఆర్టీసీలో మాత్రమే పాసులు మంజూరు చేస్తున్నారని, జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంతో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు రైల్వే పాస్ మంజూరు చేసే విధంగా కృషి చేయాలని ఎంపీ కృష్ణ ప్రసాద్ ను కోరామన్నారు. అదేవిధంగా మీడియా రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క మీడియా మిత్రులకు ప్రభుత్వం ద్వారా నివేశన స్థలాలు కల్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులతో గృహాలు నిర్మించి ఇవ్వాలని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ కృష్ణ ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి మీడియా మిత్రుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## వైద్యాధికారుల సలహాల ద్వారానే మూగజీవాలకు వైద్యం అందించాలి



రాయల్ జుర్నలిజం(పిట్టలవాణిపాలెం) జూన్ 28 : పశువులు ఉన్నా యజమానులు పశు వైద్యాధికారుల సలహాలు తీసుకొని మూగ జీవాలకు మందులు వాడాలని టిడిపి నాయకుడు లక్కం రాజు వెంకటపతి రాజు అన్నారు. మండలంలోని మంతెన వారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం లో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ ముందుకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ మందు వలన జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు.పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం రూ.555 లకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ వేగవంతానికి లోక్ అదాలత్ దోహదపడుతుంది




రాయల్ జుర్నలిజం(రేపల్లె) జూన్ 28 : కేసుల సత్వర పరిష్కారం న్యాయవ్యవస్థ వేగవంతానికి లోక్ అదాలత్ దోహదపడుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.పి.డి. వెన్నెల పేర్కొన్నారు. స్థానిక కోర్ట్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ పై విశ్లేషించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్, భారతదేశ న్యాయ వ్యవస్థలో ఒక ప్రత్యేక విధానం అన్నారు. దీనివల్ల సాధారణ ప్రజలు తక్కువ ఖర్చుతో సత్వర న్యాయం పొందవచ్చని అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోర్టుల్లో సంవత్సరాలుగా పరిష్కారం కానీ కేసులు ఇక్కడ కొన్ని గంటల్లోనే పరిష్కారం అవుతాయని చెప్పారు. కోర్టు ఫీజుల నుండి ఉపశమనం కలుగుతుందని ఇప్పటికే చెల్లించిన ఫీజులు కూడా తిరిగి చెల్లించటం జరుగుతుందన్నారు. ఇరు పక్షాలు పరస్పర సమ్మతితో రాజీకి పడితే తీర్పు ఖరారు అవుతుందని వివరించారు. లోక్ అదాలత్ తీర్పు, సివిల్ కోర్టు తీర్పుతో సమానంగా చట్టబద్ధమైనదిగా ఉంటుందని దానిపై అప్పీల్ కు వెళ్లే అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో పలువురు జడ్జిలు, న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు పోలీసులు పాల్గొన్నారు.

# ఆయుష్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి చేస్తా... తెన్నేటి కృష్ణ ప్రసాద్



రాయల్ జుర్నలిజం(బాపట్ల) జూన్ 28 : ఆయుష్ శాఖ లో పని చేస్తున్న అధికారుల, సిబ్బంది సమస్య పరిష్కారం కు ప్రత్యేక చొరవ తీసుకోవాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారులు సంఘం ఈసీ మెంబర్ డాక్టర్ పాతూరి సిద్దార్థ కోరారు. శనివారం భారత్ కమిటీ శాశ్వత ప్రత్యేక అటువంటి సభ్యులు పాతూరు సిద్ధార్థ ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించారు సమస్యలతో కూడిన వేత పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, భారత ప్రభుత్వ నిధులు సహకారంతో రాష్ట్రంలో విశేష సేవలు అందిస్తున్న ఆయుష్ శాఖ ఆసుపత్రులలో తగినంత సిబ్బంది ఉండేలా నియమకాలు చేపట్టాలని కోరామన్నారు. పార్ట్ టైం స్వీపర్ల రిటైర్మెంట్ ను 62 సంవత్సరాలకు పెంచాలని, ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం కలుగుతున్న ఆయుష్ శాఖను మరింత బలోపేతానికి సహకారం అందించాలని వైద్యులకు డిడిఓ,ఎఫ్.ఆర్.ఎస్, సి ఎల్ అప్రూవల్ అధికారం తిరిగి ఇవ్వాలని,అలోపతి వైద్యులతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు. ప్రధానంగా ప్రభుత్వం అన్ని శాఖలకు కల్పించిన మహిళా సిబ్బందికి ఐదు రోజులు స్పెషల్ సెలవులను ఆయు శాఖలో వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యుల అసోసియేషన్ తరపున రాతపూర్వకమైన అభ్యర్ధన ఇవ్వాలని సమస్యలపై సంబంధిత మంత్రితో మాట్లాడి సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మారుమూల పల్లెల్లో విశ్వతంగా విస్తరింప చేసేందుకు వైద్యులు పని చేయాలని, పట్టణంలో మీ ఎకరాల స్థలం కేవలం శాఖకు కేటాయించేలా తగిన ప్రతిఫలం ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి సత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి సోకకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



రాయల్ జుర్నలిజం (అమృతలూరు) జూన్ 28 : మలేరియా వ్యాధులు సోకకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ అన్నారు.మండల కేంద్రం అమృతలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి నిరీక్షణరావు అధ్యక్షతన తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ మలేరియా మాసోత్సవాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1897 ఆగస్టు 20వ తేదీన సికింద్రాబాద్ లో జరిగిన పరిశోధనలో సర్ రోనాల్డ్ రాస్ అనే మిలిటరీ వైద్యులు దోమ కాటు ద్వారా మలేరియా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది అని తెలిపారు. దోమలు తమ గుడ్లను నీటిలో పెడతాయని గుడ్లు పెద్ద దోమగా మారడానికి ఎనిమిది నుంచి పది రోజుల సమయం పడుతుందని కనుక ప్రజలు వారానికి ఒకసారి అనగా శుక్రవారం డ్రైడేగా పాటించుట ద్వారా దోమ యొక్క పుట్టుకనే నిర్మూలించవచ్చునని,తద్వారా దోమల సంఖ్య తగ్గి వ్యాధుల వ్యాప్తి తగ్గడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. 2030 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్యము సాధించాలంటే ప్రజలలో ఈ వ్యాధుల పట్ల అవగాహన మరియు వారి భాగస్వామ్యం ఎంతైనా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాట్రగడ్డ శ్రీనివాసరావు,అమృతలూరు పి.హెచ్.సి ఆరోగ్యవిస్తరణాధికారి కొల్లిశ్రీనివాసరెడ్డి, ఆరోగ్యపర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఆరోగ్యకార్యకర్త మేక శంకరప్రసాద్, హెల్త్ సెక్రటరీ బేబీప్రసన్న, ఆశా కార్యకర్తలు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మానవహారంతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఏరియా వైద్యశాలలో నిపుణులతో కూడిన వైద్య బృందం నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు



రాయల్ జుర్నలిజం(బాపట్ల) జూన్ 28 : అనారోగ్య సమస్యలతో బాధపడే రోగులు బాపట్ల ఏరియా వైద్యశాలలోని ప్రభుత్వ వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని రోగులు ఉచిత వైద్యాన్ని పొంది ఆరోగ్యం వంతులుగా ఉండాలన్నారు. సహజంగా ప్రభుత్వ వైద్యశాల అంటే చాలామంది రోగులకు నమ్మకం ఉండడం లేదని బాపట్ల వైద్యశాలలో నిపుణులతో కూడిన వైద్య బృందం వైద్యం అందిస్తుందని విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం వైద్యశాలలో అన్ని వివాదాలకు 23 మంది వైద్యులు ఉండవలసి ఉండగా ఇరవై ఒక్క మంది వైద్యులు ప్రస్తుతం రోగులకు వైద్యం అందిస్తున్నారని మరో ఇద్దరూ పదోన్నతి పొంది మరొక ప్రాంతానికి వెళ్లడంతో ఆ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. 19 మంది స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉన్నారని, ల్యాబ్, మందులకు ఎటువంటి సమస్య లేదని సర్జికల్ వాటి కొరకు స్థానికంగా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నగదు మందూరి చేసిందన్నారు. గుండెకు సంబంధించిన టానిక్టెప్లస్ ఇంజక్షన్లు హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయని, ఇప్పటివరకు 44 మంది ప్రాణాలు కాపాడగలిగామన్నారు. ఎల్లప్పుడూ నాలుగు ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయని బాపట్ల పరిసర ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా అవ్వాలని ఆయన కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో తల్లి ప్రేమ చూపించాలి



రాయల్ జుర్నలిజం(కారంచేడు) జూన్ 28 : అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కేంద్రాల నిర్వహకులు తల్లి ప్రేమ చూపించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని ఐసిడిఎస్ జిల్లా పిడి రాధా మాధవి అన్నారు. శనివారం కారంచేడు సెక్టర్ లో 12వ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ పిల్లల పట్టికను క్రమ పద్ధతిలో రికార్డు చేయాలన్నారు. కేంద్రంలో ప్రీ స్కూల్ చిన్నారులకు చూపించి చదివించే ప్రీ స్కూల్ పుస్తకాలను పరిశీలించామని, ఇంకా మరింతగా కేంద్రాన్ని తీర్చిదిద్దుకోవాలని సలహాలు ఇచ్చామని తెలిపారు. కేంద్రానికి వచ్చే పిల్లల విషయంలో సిబ్బంది శ్రద్ధ వహించి బాధ్యత తీసుకొని చూసుకోవాలని ఇంటికి వెళ్లే సమయాలలో ఆయాలు పక్కనే ఉండి నివాసం వద్ద వదిలి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హిమబిందు,అంగన్వాడీ కార్యకర్త రాధా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు మాత్రమే అందుబాటులో ఉంచండి



రాయల్ జుర్నలిజం(బాపట్ల) జూన్ 28 : వ్యవసాయ రంగాన్ని మరింత మెరుగుపరిచే విధంగా ఎరువుల దుకాణ దారులు నాణ్యమైన ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి శారద అన్నారు.బాపట్ల మండలం కంకట పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన మన గ్రోమోర్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరమండల్ మన గ్రోమోర్ కంపెనీ ద్వారా లభించే ఎరువులు, పశువుల దాన ఇంప్లిమెంట్స్, పురుగుమందులు, ట్రైవాన్ స్ప్రేయార్ సదుపాయాలను రైతు సోదరులు వినియోగించుకోవాలన్నారు. వ్యాపారస్తులు నాణ్యమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మేనేజర్ ఎస్ రాజేష్, మార్కెటింగ్ మేనేజర్ యు చెన్నా చారి, స్టోర్ మేనేజర్ చైతన్య ,స్థానిక రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఇంకొల్లు కేంద్రంగా ఆర్టిసి బస్టాండును నిర్మించాలి



రాయల్ జుర్నలిజం(ఇంకొల్లు) జూన్ 28 : లిటిల్ ఇంగ్లాండ్ ను అభివృద్ధి చేసి వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇంకొల్లు మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నం బోట్ల మోహనకృష్ణ బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను కోరారు. ఎంపీ కార్యాలయంలో శుక్రవారం కృష్ణమోహన్ ఎంపీ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఇంకొల్లు కేంద్రంగా ఆర్టిసి బస్టాండును నూతనంగా నిర్మించాలని, కొన్ని వేలమంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ద్వారా వివిధ గ్రామాలకు చేరుకుంటున్నారన్నారు. ఇంకొల్లు ఆర్టిసి డిపో నిర్మాణంకు నిధులు కేటాయించి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఆర్టీసీ సంస్థల కు చెందిన బస్సుల ద్వారా వేల మంది ప్రయాణికులు ప్రకాశం జిల్లా,బాపట్ల జిల్లాకు ఇంకొల్లు, పర్చూరు, అద్దంకి నుండి ప్రయాణాలు చేస్తున్నారని మెరుగైన వసతులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.

### జిల్లా కేంద్ర గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి అవసరమైన..

# ప్రతిపాదన రూపొందించాలని ఆదేశం

## జిల్లా జాయింట్ కలెక్టర్ పి ధాత్రి రెడ్డి



ఏలూరు:.ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి, గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ వారి అనుమతిని తీసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ పి . ధాత్రిరెడ్డి గ్రంథాలయ సంస్థ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయం సర్వసభ్య సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఏలూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ప్రమాద స్థితిలో ఉన్న కారణంగా ఆ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి నిబంధనల ననుసరించి గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ అనుమతి మేరకు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రందాయాలలో అవసరమైన పుస్తకాలు, గ్రంథాలయానికి వచ్చే చదువరులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖగ్రంథాలయాల్లో సిబ్బంది పనిచేసిన కాలంలో పోయిన పుస్తకాల యొక్క నగదును ఉద్యోగులనుండి రికవరీ చేయాలనీ ఆదేశించారు. స్థానిక సంస్థలు, వివిధ సంస్థల నుండి గ్రందాయాల సెస్సు బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబందించిన ఖర్చులపై సమీక్షించారు. సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు, జిల్లా పంచాయితీ అధికారి కె.అనురాధ, వయోజనవిద్య ఉపసంచాలకులు ప్రభాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు. సురేంద్రనాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకట లక్ష్మమ్మ, సీనియర్ అసిస్టెంట్ అర్.వెంకటేశ్వరరావు, కార్యాలయంసిబ్బ%శీ%ది, తధితరులుపాల్గొన్నారు.

# దేశంలో సిటిజన్ అతిపెద్ద మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ :రాజు




కాకినాడ జూన్ 28 : ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కాకినాడ బ్రాంచ్ సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం స్థానిక సూర్య కళామందిరంలో జరిగింది. తొలుత జ్యోతి ప్రచురణలు చేసి అనంతరం సిటిజన్ సంస్థ వ్యవస్థాపకులు హనుమంతరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సొసైటీ చైర్మన్ పి ఆర్ వి పి ఎస్ రాజు మాట్లాడుతూ సొసైటీ స్థాపించి 28 సంవత్సరాలు పూర్తి అయిందని 42 శాఖలతో ఆరు రాష్ట్రాలలో సుమారు 4, 460 కోట్ల వ్యాపారంతో దిగ్విజయంగా నడపబడుతూ దేశంలో అతిపెద్ద మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీగా నిలిచిందన్నారు . సొసైటీ సభ్యులుగా ఉన్న వారి పిల్లలు విద్యారంగంలో మంచి ర్యాంకులు సాధించిన యెడల వారందరికీ నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. త్వరలో రాయితీపై మెడికల్ డయాగ్నస్టిక్ సదుపాయాన్ని కల్పిస్తున్నామని ఆయన ప్రకటించారు 100 కోట్లు డిపాజిట్లు దాటిన సిటిజన్ బ్రాంచ్ శాఖలకు సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనను చేపట్టామన్నారు. ఆర్థికపరంగా సభ్యులకు లబ్ధి చేకూరే విధంగా అనేక నిర్ణయాలను తీసుకుంటున్నామని చెప్పారు .మరొక ముఖ్యఅతిథి మేనేజింగ్ డైరెక్టర్ ఎం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కాకినాడ బ్రాంచ్ ప్రారంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందని ఈ బ్రాంచ్ లో మొత్తం 175 కోట్ల వ్యాపారం దిగ్విజయంగా సభ్యుల ఆగ్రాభిమానులతో నడుస్తోందన్నారు అలాగే మా సొసైటీ 42 శాఖలలో ఘననీయమైన అభివృద్ధి సాధిస్తూ రోజురోజుకు పటిష్టంగా మార్పులు చెందుతూ త్వరలోనే పూర్తిస్థాయి బ్యాంకుగా మారుతుంది అన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సొసైటీ డైరెక్టర్ జె సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ బ్రాంచ్ సభ్యులు 21 సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించడం వల్లే ఇంతటి అభివృద్ధి సాధించామని ప్రకటించారు. బెస్ట్ సొసైటీగా సిటిజన్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఇందుకు సభ్యులు సహకారమే ప్రధానంగా ఆయన ప్రస్తావించారు .సిటిజన్ అందిస్తున్న సేవలు పట్ల ప్రతి ఒక్కరూ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఎటువంటి ఫిర్యాదు లేకపోవడం గర్వకారణం అన్నారు. అందుకు బ్యాంకు సిబ్బంది యొక్క పనితనమే ప్రధాన కారణమన్నారు. జాతీయ బ్యాంకులతో సమానంగా ఖాతాదారులకు సకాలంలో సేవలు అందిస్తూ అందరి నుండి అభినందనలు స్వీకరిస్తున్నామన్నారు. కాకినాడలో ఎంతో నమ్మకమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి బ్యాంకు ఖాతాదారులు అందిస్తున్న సహకారమే అందుకు కారణమని ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సమావేశంలో వేముగంటి రామ నరసింహా రావు, డాక్టర్ వై వి పరశురామ్, యాతగిరి మద్వేష్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఎం సూర్యారావు, స్వప్న సౌధ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ ఎస్ ఎస్ నాయుడు , రాజమండ్రి బ్రాంచ్ మేనేజర్ రాజు, గోపాల కృష్ణ, రమణమూర్తి ,ఫణీంద్ర, వర్మ ,కౌశిక్ తో పాటు బ్యాంకు సిబ్బంది అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన అవసరం

## రాష్ట్రంలో అన్ని పాలక పార్టీలు బీజేపీకి తొత్తులుగా మారాయి: కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల



కాకినాడ జూన్ 28 : దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులు గానే వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళు లర్పించారు. అనంతరం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఆయన ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హెూదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుం టున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మంది మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బడ్జెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు విని వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎం ఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 లక్షల విలువైన మొబైల్ ఫోన్ల రికవరీ

## బాధితులకు అప్పగించిన రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు



రావులపాలెం జూన్ 28 : అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం టౌన్ సర్కిల్ పరిధిలో ఇటీవల కాలంలో పలువురు పోగొట్టుకున్న ఖరీదైన మొబైల్ ఫోన్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు రికవరీ చేశారు. రావులపాలెం పోలీసు స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు సుమారు రూ.3 లక్షల విలువైన ఏడు మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసారు. ఈ సందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు, కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్ ఆధ్వర్యంలో చాట్ బోర్డు ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ మొబైల్ ఫోన్లను రికవరీ చేసామని చెప్పారు. ప్రయాణాల్లో, బయటకు వచ్చినప్పుడు మొబైల్ ఫోన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బంది త్రిమూర్తులు, శ్రీను, నాయడులను సిఐ అభినందించారు. తమ మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఇచ్చిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలపాటి వరం ముఖ్యమంత్రి సహాయనిది

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ జూన్ 28 :అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎం ఆర్ ఎఫ్ అండగా నిలుస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శనివారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు క్యాంప్ కార్యాలయం నందు 7 బాధిత కుటుంబాలకు సుమారు 15 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది అపత్కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నదని , గత ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించి పాలన సాగించిందని, నేడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, ప్రైవేట్ ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పినపోతు సూర్యారావు, అంగాడి దుర్గారావు, వనమాడి ధర్మారావు, ఓలేటి పాండురంగ, సేరు శ్రీను, కేలంగి ప్రసాద్, గుమ్మల్ల చిన్న, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, పాలిక నాని, ఏరిపిల్లి రాము, మూగు రాజు మూగు రాజు, చోడిపిల్లి సతీష్, నీలకాయల సన్నీ, కామాడి సుబ్బారావు, పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సేవాసమితి పేరా బత్తుల రాజశేఖర్ (ఎమ్మెల్సీ) పౌష్టికాహార కిట్లు వితరణ



కాకినాడ జూన్ 28 : కాకినాడ శాంతినగర్ లో గల శ్రీ రామకృష్ణ సే వా సమితి వివేకానంద ఆడిటోరియంలో 50 మంది వ్యాధి గ్రస్త విద్యార్థులకు నెలకు సరిపడా పౌష్టికాహార కిట్లు శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ (ఎమ్మెల్సీ) చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి వి ఎల్ గాంధీ సమితి అధ్యక్షులు అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు వక్కలంక రామకృష్ణ కార్యదర్శి కే సతీష్ ముఖ్య అతిథి ఉపయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు శ్రీ పేరా బత్తుల రాజ శేఖరం(ఎమ్మెల్సీ) మాట్లాడుతూ క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పుతూ స్కూల్ నడుపుతూ అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న సమితి సభ్యులకు ప్రత్యేకంగా అభినందించారుసభ్యులు కొప్పర్తి సుబ్రమణ్యేశ్వర రావు వెంకయ్య నాయుడు ఎంఈఓ సిహెచ్ రవి గ్రామీణ వైద్యులు కాకినాడ మాజీ అధ్యక్షులు అలయన్స్ కొమ్మన తాతారావు టీచర్ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

# జగన్ కారు ఫిట్ నెస్ రిపోర్ట్ ఇదే..! తప్పెక్కడ జరిగిందంటే ?



అమరావతి : ఏపీలో వైఎస్ జగన్ తాజాగా పల్నాడు జిల్లా రెంటపాళ్లకు వెళ్తున్న సమయంలో గుంటూరు వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో సింగయ్య అనే కార్యకర్త చనిపోవడం, ఆ తర్వాత చోటు చేసుకుంటున్న ఘటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. జగన్ తో పాటు పలువురు వైసీపీ నేతలు ప్రయాణిస్తున్న కారు కింద పడే సింగయ్య చనిపోయాడంటూ పోలీసులు ఆరోపిస్తుండటం, అంతకు ముందే ఎస్పీ మరో వాహనం కింద పడి సింగయ్య చనిపోయాడంటూ చేసిన ప్రకటనల నేపథ్యంలో ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది.సింగయ్య ప్రమాదం జరిగినప్పుడు కారులో ఉన్నాననే కారణంతో తనపై కేసు నమోదు చేయడం సరికాదని, దీన్ని కొట్టేయాలని కోరుతూ వైఎస్ జగన్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నిన్న వాదనలు జరిగాయి. అయితే దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటివరకూ జగన్ అరెస్టు కాకుండా ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో ప్రమాదానికి కారణమైన వైఎస్ జగన్ కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో దీనికి ఫిట్ నెస్ పరీక్షలు నిర్వహించారు.జగన్ కారుకు నిర్వహించిన ఫిట్ నెస్ పరీక్షల్లో గతేడాది ఈ వాహనం రిజిస్ట్రేషన్ జరిగిందని గుర్తించారు. అలాగే 2027 వరకూ ఇన్సూరెన్స్ ఉందని, 2039 వరకూ ఫిట్ నెస్ కూడా ఉందని తేల్చారు. కాబట్టి కారు ఫిట్ నెస్ అనేది ప్రమాదానికి కారణం కాదని తేల్చారు. అయితే మానవ తప్పిదం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని రవాణాశాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ముఖ్యంగా కార్యకర్తలు భారీగా కారుపైకి వచ్చేందుకు యత్నించడం వల్ల అక్కడక్కడా దెబ్బలు తగిలాయని తేల్చారు. సింగయ్య ప్రమాదం తర్వాత కూడా జగన్ సహా వైసీపీ నేతలు అందులో ప్రయాణించినట్లు గుర్తించారు.జగన్ ప్రయాణించిన కారు వల్లే సింగయ్య చనిపోయాడన్న ఆరోపణల నేపథ్యంలో పోలీసుల్ని హైకోర్టు సమగ్ర నివేదిక కోరింది. దీంతో కారు ఫిట్ నెస్ టెస్టు కూడా చేసారు. అనంతరం పోలీసులు సిద్ధం చేసే తుది రిపోర్టును న్యాయవాదులు హైకోర్టుకు సమర్పించబోతున్నారు. దీని ఆధారంగా బుధవారం హైకోర్టు జగన్ సహా ఇతర నిందితుల క్వాష్ పిటిషన్లపై నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే హైకోర్టు.. ఈ కేసులో కారులో ప్రయాణించిన వారిపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించింది.

# నిమిషంలో కుల ధ్రువీకరణ పత్రం జారీ.. మీ సేవ కేంద్రాల్లో అందుబాటులోకి..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం సరికొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది. కుల ధ్రువీకరణ పత్రాల కోసం రోజుల తరబడి ఎదురుచూసే అవసరం లేదు, నిమిషాల్లోనే పొందవచ్చు. అంతేకాదు, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ కూడా మీసేవ ద్వారా పొందవచ్చు. ఇసుక కావాలంటే ఇకపై మీసేవ కేంద్రంలో బుక్ చేసుకుంటే ఇంటికే వస్తుంది. ఈ కొత్త విధానాలతో పనులు సులభతరం కానున్నాయి. మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవండి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, పౌరులకు అందించే సేవలను మరింత వేగవంతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఇంజినీరింగ్, ఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్‌లు మొదలైన నేపథ్యంలో, రిజర్వేషన్ల ప్రయోజనం పొందడానికి అత్యవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల జారీని సులభతరం చేసింది. గతంలో ఈ పత్రాల కోసం విద్యార్థులు మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. సాధారణంగా 30 రోజుల సమయం పట్టే ఈ ప్రక్రియ వల్ల చాలామంది విద్యార్థులు గత సంవత్సరం జాతీయ, రాష్ట్రస్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాలు కోల్పోయారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జూన్ 27న నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. విద్యార్థులు కేవలం నిమిషాల్లోనే తమ కుల ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చు. దీని కోసం.. విద్యార్థులు తమ పాత ధ్రువీకరణ పత్రం సంఖ్యను లేదా అది తెలియకపోతే ఆధార్ నంబర్‌ను నమోదు చేస్తే సరిపోతుంది. నమోదు చేసిన వెంటనే కొత్త సర్టిఫికెట్ జారీ అవుతుంది. ఈ సేవ విద్యార్థులకు సమయం ఆదా చేయడమే కాకుండా.. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఎదురయ్యే చివరి నిమిషం ఇబ్బందులను తొలగిస్తుంది. అంతేకాకుండా.. రిజిస్ట్రేషన్ శాఖ అందించే మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ కోసం గతంలో సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి మాత్రమే వెళ్లాల్సి వచ్చేది. ఇకపై.. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా మీసేవ కేంద్రాల ద్వారా ఈ ధ్రువపత్రాన్ని పొందవచ్చని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నూతన సేవలు పౌరులకు సత్వర, సులభతరమైన సేవలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తాయి. సాంకేతికతను ఉపయోగించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ మార్పుల వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఇది ప్రజలకు మెరుగైన సేవా అనుభవాన్ని అందిస్తుంది.ఇక వీటితో పాటు.. ఇంటి వద్దకే ఇసుక పొందడం మరింత సులభం కానుంది. మంత్రి శ్రీధర్‌బాబు ఇటీవల మీసేవ కేంద్రాల ద్వారా ఇసుక బుకింగ్ సేవలను ప్రారంభించారు. దీనితో అక్రమాలకు అడ్డుకట్ట పడి, పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు. మీకు ఇసుక కావాలంటే, సమీపంలోని మీసేవ కేంద్రానికి వెళ్లి మీ మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి. వాహనం రకం, అవసరమైన ఇసుక పరిమాణం, ఏ ఇసుక రీచ్ నుంచి కావాలో.. డెలివరీ తేదీని ఎంపిక చేసుకుని, ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయాలి. బుకింగ్ పూర్తవగానే.. మీరు అందించిన చిరునామాకు ఇసుక నేరుగా చేరుతుంది. ప్రజలకు ఇంటి వద్దకే సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ నూతన విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

# ఏపీలో కొత్త రైల్వే లైన్.. ఈ రూట్‌లోనే, హైదరాబాద్ నుంచి తిరుపతి త్వరగా వెళ్లొచ్చు.. లైన్ క్లియర్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మరో కీలకమైన రైల్వే లైన్ పనులు వేగవంతం కానున్నాయి. ఈ మేరకు ప్రకాశం జిల్లాలో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగిపోయాయి. జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కారం కావడంతో రైలు మార్గం నిర్మాణం వేగవంతం కానుంది. ఈ రైల్వే లైన్ పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రాంతాల అభివృద్ధికి కీలకం కానుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ నుంచి తిరుపతికి దూరం తగ్గి ప్రయాణం సులభమవుతుంది. త్వరలో మరిన్ని రైళ్లు అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మరో కీలకమైన రైల్వే లైన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగాయి. ప్రకాశం జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కారం కావడంతో రైలు మార్గం నిర్మాణం మరింత వేగవంతం కానున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా నత్తనడకన సాగుతున్న ఈ ప్రాజెక్టుకు భూసేకరణ, నిధుల కొరత ప్రధాన సమస్యలుగా మారగా.. కేంద్రం ఈ రైలు మార్గాన్ని 'ప్రగతి' కార్యక్రమంలో చేర్చి, ప్రధానమంత్రి కార్యాలయం ద్వారా ప్రతి 100 రోజులకు ఒకసారి సమీక్షించింది. దీంతో అధికారులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించారు.ఈ నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా మారింది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కూడా టార్గెట్ పెట్టుకుంది. ఈ క్రమంలోనే జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ భూసేకరణపై ఫోకస్ పెట్టారు.. భూసేకరణపై ఎప్పటికప్పుడు నివేదికలు అందజేశారు. ఈ రైల్వే లైన్‌కు సంబంధించి ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలైన దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, కురిచేడు ప్రాంతాల్లో భూముల సేకరణలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ రైలు మార్గం వెళ్లే భూముల యజమానులకు సరైన పత్రాలు లేకపోవడంతో పాటుగా చనిపోయిన వారి పేర్ల మీద భూములు ఉండటం ఇబ్బందిగా మారింది. ఈ భూ సమస్యల వల్ల పరిహారం పంపిణీ ఆలస్యమైంది. అలాగే కొన్ని భూములపై కోర్టు కేసులు కూడా నడిచాయి. మొత్తానికి రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించారు.ఈ నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ విషయానికి వస్తే.. ప్రకాశం జిల్లా పరిధిలో రైలు మార్గం పొడవు 103 కిలోమీటర్లు ఉండగా.. ఈ మార్గం 5 మండలాల మీదుగా వెళుతోంది. అలాగే రైతుల నుంచి మొత్తం 1,923 ఎకరాల భూమిని సేకరించారు. ప్రకాశం జిల్లాలో ఈ రైల్వేలైను నిర్మాణానికి మార్గం సుగమమైందని.. పరిహారం పంపిణీలో ఉన్న ఇబ్బందులను తొలగించామని, భూ సమీకరణ ప్రక్రియను పూర్తి చేశామంటున్నారు. ఈ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు. ఈ రైల్వే లైన్ క్లియర్ అయితే హైదరాబాద్ నుంచి తిరుపతికి త్వరగా వెళ్లొచ్చు.. అంతేకాదు కొత్తగా మరికొన్ని రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లడానికి మూడు రైల్వే మార్గాలు ఉన్నాయి. ఒకటి హైదరాబాద్ టు తిరుపతి వయా వరంగల్, ఖాజీపేట, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట తిరుపతి.. మరో రూట్ హైదరాబాద్ టు తిరుపతి వయా నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా తిరుపతి వెళ్లొచ్చు. మరో రూట్ హైదరాబాద్ టు తిరుపతి వయా షాద్‌నగర్, గద్వాల్, కర్నూలు, గుత్తి, గుంతకల్లు, కడప, రేణిగుంట మీదుగా తిరుపతి వెళ్లొచ్చు. ఈ నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేందుకు దూరం తగ్గుతుందంటున్నారు. హైదరాబాద్ టు నడికుడి.. అక్కడి నుంచి ప్రకాశం, నెల్లూరు జిల్లాల మీదుగా తిరుపతికి వెళ్లొచ్చు.

# తెలంగాణ బోనాల ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా కర్ణాటక లక్ష్మి.. ఎవరో తెలుసా



హైదరాబాద్: ఆషాఢమాసంలో భాగ్యనగరంలో బోనాల సందడి మొదలైంది. ఈసారి కర్ణాటక నుండి ఒక ప్రత్యేక అతిథి రానుంది! ఎవరా అని ఆలోచిస్తున్నారా? కర్ణాటక నుండి లక్ష్మి అనే 33 ఏళ్ల ఏనుగు అమ్మవారి ఊరేగింపులో పాల్గొనడానికి వస్తోంది. జులై 12న తెలంగాణకు రానున్న లక్ష్మి, సికింద్రాబాద్, సబ్జీ మండి ప్రాంతాల్లో జరిగే ఊరేగింపులో సందడి చేయనుంది. ఈ బోనాల జాతరలో లక్ష్మి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దీనికి సంబంధించి అధికారుల నుంచి అనుమతి కూడా వచ్చేసింది అంటున్నారు.ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు.. తెలంగాణలో మరీ ముఖ్యంగా భాగ్యనగరంలో బోనాల సందడి షురూ అవుతుంది. నెల రోజుల పాటు హైదరాబాద్ అంతటా.. బోనం ఎత్తిన ఆడపడుచులు, శివసత్తులు, పోతురాజుల విన్యాసాలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుంది. రెండు రోజుల క్రితం అనగా.. జూన్ 26న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. లాల్ దర్వాజ సింహవాహిని అమ్మ బోనాలతో ముగుస్తాయి. ఇక నగరంలో నిర్వహించే బోనాల ఉత్సవాలను చూసేందుకు మన రాష్ట్రం నుంచే కాక పక్క రాష్ట్రాల ప్రజలు కూడా తరలి వస్తుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది బోనాల ఉత్సవాలకు కర్ణాటక నుంచి ప్రత్యేక అతిథి కర్ణాటక లక్ష్మి రానుంది. ఇంతకు ఎవరీ కర్ణాటక లక్ష్మి అంటే..హైదరాబాద్ బోనాల ఉత్సవాల్లో కర్ణాటకకు చెందిన లక్ష్మి ప్రత్యేక అతిథిగా సందడి చేయబోతుంది. ఇంతకు తను ఎవరంటే..ఏనుగు. అవును మీరు విన్నదే కరెక్టే.. బోనాల ఉత్సవాల్లో భాగంగా.. అమ్మవారి అంబారీ ఊరేగింపు కోసం కర్ణాటక నుంచి లక్ష్మి అనే 33 సంవత్సరాల ఏనుగును తీసుకురాబోతున్నారు. ఇందుకు సంబంధించి కర్ణాటక అటవీ శాఖ నుంచి అనుమతి కూడా లభించింది. బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఊరేగింపు కోసం.. కర్ణాటక తుంకూరులోని శ్రీ కరిబసవ స్వామి మఠం నుంచి 33 ఏండ్ల ఏనుగు(లక్ష్మి)ను తెలంగాణకు తరలించేం దుకు ఆ రాష్ట్ర అటవీ శాఖ ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ తెలిపింది.లక్ష్మిని తెలంగాణకు తరలించేందుకు ఆ రాష్ట్ర అటవీ శాఖ అనుమతి తప్పనిసరి. అటవీ చట్టాల ప్రకారం.. అన్ని జాగ్రత్తలతో జులై 12న ఏనుగును తీసుకొస్తారు. ఆ తర్వాత దానికి కావాల్సిన ఆహారం, విశ్రాంతి, వైద్య వంటి బాధ్యతలను చూసుకుంటారు. ఈ ఏనుగు.. జులై 14న జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ, 20న నిర్వహించే సబ్జీ మండిలోని నల్లపోచమ్మ, మహంకాళి దేవాలయం, 21న అక్కన్న మాదన్న ఆలయాలకు సంబంధించి అమ్మవారి అంబారీ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనబోతు ంది. అనంతరం జులై 23న ఏనుగును తిరిగి కర్ణాటకకు తలించనున్నారు.ఇక గత ఏడాది కూడా బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఊరేగింపు కోసం కర్ణాటక నుంచే ఏనుగును రప్పించారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి అంబారీ ఊరేగింపుతో పాటు మొహర్రం బీబీకా ఆలం కోసం కర్ణాటక దావణగెరెలోని పాంచాచర్య ట్రస్టు నుంచి రూపవతి అనే ఏనుగును హైదరాబాద్ తీసుకు వచ్చారు. ఈ ఏడాది ఊరేగింపు కోసం లక్ష్మి అనే ఏనుగును తీసుకు రానున్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్.. కేసీఆర్ నియోజకవర్గంలో 580 క్వింటాళ్ల బియ్యం పట్టివేత..



హైదరాబాద్: సిద్దిపేటలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)గా మార్చే ఒక పెద్ద కుంభకోణాన్ని విజిలెన్స్ అధికారులు బయటపెట్టారు. గజ్వేల్‌లోని సీఎంఆర్ గోదాములో తనిఖీలు చేయగా రెండు లారీలలో 580 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. ఈ దాడుల్లో సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ అక్రమాల వెనుక ఎవరున్నారో తెలుసుకోవడానికి అధికారులు లోతుగా విచారణ చేస్తున్నారు.సిద్దిపేట జిల్లాలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్న ఓ పెద్ద మోసాన్ని విజిలెన్స్ అధికారులు బట్టబట్టారు. ఈ ఘటన రవాణా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. విజిలెన్స్ ఓఎస్డీ ప్రభాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట మండలం తుర్కపల్లిలో ఉన్న హనుమాన్ రైస్ మిల్ యజమాని రెండు లారీలలో సీఎంఆర్ బియ్యంగా పేర్కొంటూ, వాటిని గజ్వేల్‌లోని సీఎంఆర్ గోదాములోకి తరలించారు.అయితే.. ఈ బియ్యం రేషన్ షాపుల నుంచి సేకరించినవేనని విజిలెన్స్ అధికారులకు పక్కా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లై టీమ్స్ సంయుక్తంగా శుక్రవారం గజ్వేల్‌లోని సదరు సీఎంఆర్ గోదాములపై మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో.. రెండు లారీల్లో నిల్వ ఉన్న 580 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీఎంఆర్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ లారీలను సీజ్ చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆకస్మిక దాడుల్లో సివిల్ సప్లై డీఎస్పీ వెంకటేశం, అధికారి రాజిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఘటనపై తక్షణమే కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రక్రియ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు పాలుపంచుకున్నారు, ఈ అక్రమాల వెనుకనున్న పూర్తి నెట్‌వర్క్ ఏంటి అనే అంశాలపై లోతైన విచారణ జరుగుతోంది.రేషన్ బియ్యం అనేది ప్రభుత్వం పేద ప్రజలకు తక్కువ ధరకు అందించే ముఖ్యమైన ఆహార భద్రతా కార్యక్రమం. ఈ బియ్యాన్ని అక్రమంగా సీఎంఆర్‌గా మార్చడం అంటే.. ప్రజల ఆకలిని సొమ్ము చేసుకోవడమే. అక్రమార్కులు రేషన్ షాపుల నుంచి లేదా లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి, వాటిని మిల్లింగ్ చేసి, తిరిగి ప్రభుత్వానికే అధిక ధరకు విక్రయించడం ద్వారా భారీ లాభాలు పొందుతున్నారు. ఇది ప్రభుత్వానికి ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా.. నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన ప్రయోజనాలను అడ్డుకుంటుంది.ఇలాంటి అక్రమ రవాణా.. నిల్వ చేయడం వల్ల ప్రభుత్వ ధాన్యం సేకరణ ప్రక్రియ అస్తవ్యస్తమవుతుంది. పారదర్శకత లోపిస్తుంది. ఈ మోసాలను అరికట్టడానికి విజిలెన్స్ దాడులు చాలా అవసరం. నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం, కఠినమైన శిక్షలు అమలు చేయడం ద్వారా మాత్రమే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయగలం. ప్రజలు కూడా తమకు తెలిసిన ఇలాంటి అక్రమాల గురించి అధికారులకు సమాచారం ఇవ్వడం ఈ నేరాలను నివారించడంలో భాగస్వామ్యం కావాలి. నిరుపేదలకు అందాల్సిన ఆహార పదార్థాలు అక్రమార్కుల చేతిలో పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అయితే ఇప్పటికీ చాలా మంది తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ఇంటికి తీసుకెళ్లకుండా.. అక్కడే దళారులకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# అన్నదాత దుఃఖీ భవ..! సగం మందిని తీసేస్తారా ? వైఎస్ షర్మిల ఫైర్..!



అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రంగం సిద్దమవుతోంది. ఈ ఏడాది అక్టోబర్ లో ఈ పథకం తొలి విడత డబ్బులు చెల్లించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మొత్తం 47.77 లక్షల మంది లబ్దిదారుల్ని ఖరారు చేసినట్లు ఇవాళ ప్రకటించింది. దీనిపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలకు అన్నింటిలో కోతలే అని ఆమె ఆరోపించారు.అన్నదాత పథకంలో 43 లక్షల మంది రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు సర్కార్ పై షర్మిల విమర్శలు గుప్పించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 93 లక్షల మందికి పైగా రైతులు ఉన్నారని,అర్హత పేరుతో సగానికి సగం మంది రైతులకు కోత పెట్టారని ఆరోపించారు. 47 లక్షల మందికే పథకం వర్తింప జేస్తారట, ఇది 43 లక్షల మంది మిగతా రైతులకు చేస్తున్న అన్యాయమే అన్నారు. వడపోత పేరుతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.సూపర్ సిక్స్ పథకాలకు కోత పెట్టడం ఏంటని చంద్రబాబును షర్మిల ప్రశ్నించారు. హామీలు ఇచ్చే ముందు ఎందుకు కోత పెడతాం అని చెప్పలేదన్నారు. తల్లికి వందనం పథకం కింద కోతలేనని, 87 లక్షల మంది విద్యార్థులు ఉంటే..67 లక్షల మందికే ఇచ్చారని గుర్తుచేశారు. 20 లక్షల మందికి మోసం చేశారన్నారు. మహాశక్తి పథకాన్ని మోసం చేశారని, ఎన్నికల ముందు 15 వందలు ౹ా4 కింద లింక్ పెడతాం అని ఎందుకు చెప్పలేదని షర్మిల నిలదీశారు. ఇంత వరకు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాలేదన్నారు.మరోవైపు ప్రజల పక్షాన వైసీపీ చేసేది నిజమైన ఉద్యమం కాదని, జగన్ కి పనికి వచ్చే ఉద్యమాలు మాత్రమే తీసుకుంటారని షర్మిల విమర్శించారు. బీజేపీ మీద విమర్శ చేసే ఉద్యమాల జోలికి వెళ్ళరని, బీజేపీ మీద జగన్ ఈగ వాలనీయడని అన్నారు.కాంగ్రెస్ ఒక మహా సముద్రమని, పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందేనని తెలిపారు. కాంగ్రెస్ లో సీనియర్లు ఎవరు కూడా నిరుత్సాహం గా లేరని, ఎటువంటి వర్గ పోరు లేదని తెలిపారు. అందరికి కలుపుకొని పని చేస్తున్నట్లు వెల్లడించారు.

# కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ బాస్.. ఆ నేతల మధ్యనే తీవ్ర పోటీ..!



హైదరాబాద్:తెలంగాణలో ఈసారి అధికారం మాదే. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాకుండా అడ్డుకునే శక్తి ఎవరికీ లేదు. తెలంగాణలోని బీజేపీ నేతలు పదే పదే చాలా ధీమాగా చెప్పే మాటలివి. పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు తరువాత తెలంగాణలో తమ గెలుపుపై బీజేపీకి ఉన్న అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. అలాగే కార్యాచరణ రూపొందించే దిశగా జాతీయ నాయకత్వం కూడా ఎప్పటికప్పుడు కీలక సూచనలు చేస్తోంది. ఇన్నీ చేస్తున్నా.. రాష్ట్రంలోని పార్టీకి నాయకత్వం వహించే కొత్త బాస్ ఎన్నిక విషయంలో మాత్రం బీజేపీ హైకమాండ్ ఎటూ తేల్చడం లేదు. ఈ పదవి కోసం నేతల మధ్య పోటీ ఎక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమనే చర్చ జరుగుతోంది.

దేశవ్యాప్తంగా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. దశల వారీగా ఆయా రాష్ట్రాలకు అధ్యక్షులను నియమిస్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో మూడు రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక కోసం ఎలక్షన్ ఆఫీసర్స్‌ను నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఎలక్షన్ ఆఫీసర్లను నియమించింది. మరోవైపు త్రిపుర, ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర శాఖల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఇప్పటి వరకు 14 రాష్ట్రాలకు అధ్యక్షుల ఎంపిక పూర్తికాగా.. మిగిలిన రాష్ట్రాలకు అధ్యక్షుల ఎంపిక ప్రక్రియపై బీజేపీ దృష్టి సారించింది. ఈ ప్రక్రియ వేగవంతం కావడంతో తెలంగాణ బీజేపీకి కూడా కొత్త బాస్ త్వరలోనే వస్తారనే చర్చ జోరందుకుంది.

తెలంగాణ బీజేపీ ముఖ్యనేత, బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడి ఎన్నికకు కౌంట్ డౌన్ మొదలైందనే ప్రచారాన్ని బలపరుస్తున్నాయి. జులై రెండో వారం నాటికి తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు లక్ష్మణ్. ఇక అధ్యక్ష పదవి ఎవరికి దక్కొచ్చనే అంశంలోనూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నేతల విషయంలో పాత, కొత్త అనే తేడాలు ఉండబోవని అన్నారు. ఆయన మాటలతో కొత్త అధ్యక్షుడి ఎంపికపై సస్పెన్స్ మరింత పెరిగిపోయింది.

వారి మధ్యనే పోటీ.. ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు

తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఎంపీ ఈటల రాజేందర్, బండి సంజయ్, డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్ సహా పలువురు నేతలు పోటీ పడుతున్నారనే టాక్ అటు బీజేపీ వర్గాలు, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఎప్పటి నుంచో వినిపిస్తోంది. కొందరు ఈ పదవి రేసులో తాము లేమని చెబుతున్నా.. లోలోపల మాత్రం తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారనే చర్చ జరుగుతోంది. దీంతో ఈ సారి అధ్యక్ష పీఠం ఎవరికి దక్కొచ్చనే దానిపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. మరోవైపు తెలంగాణలో అధికారం దక్కించుకోవడానికి తీవ్రంగా కసరత్తు చేస్తున్న పార్టీ జాతీయ నాయకత్వం.. అధ్యక్షుడి ఎంపిక విషయంలోనూ అదే స్థాయిలో కసరత్తు చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి ఆ కసరత్తు క్లైమాక్స్‌కు చేరుకుంటుందా లేక మళ్లీ ఈ వ్యవహారాన్ని పెండింగ్‌లో పెడతారా ? అన్నది చూడాలి.

# కుంగిన రైల్వే బ్రిడ్జి.. ఆ రూట్లో రైళ్ల రాకపోకలు బంద్..

హైదరాబాద్: పెద్దపల్లి జిల్లా కూనారం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఇనుప క్లస్టర్ విరిగిపోవడంతో కాజీపేట-బళ్ళార్షా మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. దాదాపు 15 ప్యాసింజర్ రైళ్లు రద్దు చేయబడ్డాయి, కొన్ని దారి మళ్లించబడ్డాయి. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు, ఒక లైన్ పునరుద్ధరించబడినట్లు తెలుస్తోంది. త్వరలోనే పూర్తిస్థాయిలో రాకపోకలు పునఃప్రారంభమవుతాయని రైల్వే అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దపల్లి జిల్లాలోని కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ) నిర్మాణ పనుల్లో అనుకోని సంఘటన చోటుచేసుకుంది. వంతెన పనుల కోసం ఏర్పాటు చేసిన ఇనుప క్లస్టర్ విరిగిపోవడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తూ క్లస్టర్ పూర్తిగా విరిగి గడ్డర్లు రైల్వే ట్రాక్‌పై పడలేదు, లేదంటే పెను ప్రమాదం సంభవించేదని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనతో కాజీపేట - బళ్లార్షా ప్రధాన మార్గంలో గూడ్స్, ప్యాసింజర్ రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి.ఈ ఆకస్మిక ఘటనతో ఆర్వోబీ నిర్మాణ పనులు కూడా తాత్కాలికంగా నిలిచిపోయాయి. దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. క్లస్టర్ విరిగిన కారణంగా 15 ప్యాసింజర్ సర్వీసులు రద్దు చేయబడ్డాయి.. మరికొన్నింటిని దారి మళ్ళించబడ్డాయి. పెద్దపల్లి, జమ్మికుంట, మంచిర్యాల, రాఘవపూర్, కొలనూరు వంటి వివిధ స్టేషన్లలో అనేక రైళ్ళు నిలిచిపోవడంతో అందులోని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో జాప్యం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వేసవి కాలం, సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ అంతరాయం మరింత ప్రభావం చూపింది.దక్షిణ మధ్య రైల్వే అధికారులు క్లస్టర్ మరమ్మతు పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే ఒక లైన్‌లో పనులు పూర్తయ్యాయని, త్వరలోనే మరో లైన్‌ను కూడా పునరుద్ధరించి.. సాధారణ రైళ్ల రాకపోకలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ తాత్కాలిక అంతరాయం ప్రయాణికులకు కొంత ఇబ్బంది కలిగించినప్పటికీ, పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగారు. సురక్షితమైన



ప్రయాణం కోసం రైల్వే శాఖ తీసుకుంటున్న చర్యలలో భాగంగానే ఈ మరమ్మతులు చేపట్టినట్లు అధికారులు వివరించారు.రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం.. వాటి నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇనుప క్లస్టర్లు విరిగిపోవడం వంటి సంఘటనలు నిర్మాణ సమయంలో తీసుకునే జాగ్రత్తలు, నాణ్యతా ప్రమాణాల ప్రాముఖ్యతను చెబుతాయి. రైల్వే వ్యవస్థ అనేది లక్షలాది మంది ప్రజల ప్రయాణానికి ఆధారం. కాబట్టి.. ఇలాంటి కీలకమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలి. కూనారం వద్ద జరిగిన సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే అంశం. అయితే.. ఇది భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి గుర్తు చేస్తుంది.ప్రయాణికులు తమ ప్రయాణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి రైల్వే హెల్ప్‌లైన్ నంబర్‌లను, రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. రైల్వే అధికారులు కూడా సమాచారాన్ని సకాలంలో ప్రయాణికులకు చేరవేయడం ద్వారా వారి ఇబ్బందులను తగ్గించవచ్చు. ఈ సంఘటన ద్వారా రైల్వే నిర్మాణ పనులలో నియమ నిబంధనలను, పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది. అయితే.. అక్కడ మరమ్మతు పనులు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది.

# రాజస్థాన్‌లో 4500 ఏళ్ల నాటి నాగరికత.. మహాభారత ఆధారాలు గుర్తింపు!



న్యూఢిల్లీ : రాజస్థాన్‌లోని డీగ్ జిల్లాలోని బహజ్ గ్రామంలో 4,500 సంవత్సరాల నాటి నాగరికతకు సంబంధించిన ఆధారాలను భారత పురావస్తు సర్వే (ఎ ఎస్ ఐ) కనుగొంది. 2024 జనవరి 10న ప్రారంభమైన ఈ తవ్వకంలో అనేక ముఖ్యమైన విషయాలు బయటపడ్డాయి. వాటిలో 23 మీటర్ల లోతైన పాలియో-ఛానల్ కూడా ఉంది. దీనిని పురావస్తు శాస్త్రవేత్తలు రుగ్వేదంలో ప్రస్తావించిన పౌరాణిక సరస్వతి నదికి అనుసంధానిస్తున్నారు.ఈ పురాతన నదీ వ్యవస్థ బహుశా ప్రారంభ మానవ స్థావరాలకు మద్దతు ఇచ్చిందని, బహజ్‌ను పెద్ద సరస్వతి బేసిన్ సంస్కృతికి అనుసంధానించిందని అంచనా వేస్తున్నారు. తవ్వకాలలో 800కి పైగా కళాఖండాలు బయటపడ్డాయి. వాటిలో కుండలు, బ్రాహ్మి లిపిలోని పురాతన ముద్రలు, రాగి నాణేలు, యజ్ఞ కుండ్, మౌర్యుల కాలం నాటి శిల్పాలు, శివుడు, పార్వతి విగ్రహాలు, ఎముకలతో చేసిన పనిముట్లు ఉన్నాయి. ఈ తవ్వకంలో హరప్పా అనంతర కాలం, మహాభారత కాలం, మౌర్యుల కాలం, కుషాణుల కాలం, గుప్తుల కాలం వంటి ఐదు వేర్వేరు కాలాలకు సంబంధించిన ఆధారాలు బయటపడ్డాయి. ఇటీవలి పరిశోధనల ప్రకారం బ్రజ్ ప్రాంతం మతపరమైన, సాంస్కృతిక, చారిత్రక వారసత్వ కేంద్రంగా ఉంది.బహజ్ గ్రామంలో తవ్వకం దాదాపు 23 మీటర్ల లోతుకు చేరుకుంది, ఇది ఇప్పటివరకు రాజస్థాన్‌లో నిర్వహించిన లోతైన తవ్వకాలలో ఒకటి. ఈ తవ్వకంలో రుగ్వేద సరస్వతి నదికి అనుసంధానించబడిన ఒక పురాతన నదీ కాలువ లేదా పాలియో కాలువ బయటపడిందని ఎ ఎస్ ఐ సైట్ హెడ్ పవన్ సరస్వత్ తెలిపారు. ఈ నీటి వ్యవస్థ సరస్వతి లోయను మధుర, బ్రజ్ ప్రాంతాలతో అనుసంధానించే ప్రారంభ మానవ స్థావరాలకు మద్దతు ఇచ్చి ఉండవచ్చని ఆయన అన్నారు. ఎ ఎస్ ఐ బృందం ప్రకారం.. తవ్వకంలో మహాభారత కాలం నాటి కుండలు, హవన్ కుండ్‌లతో కూడిన పొరలు కూడా బయటపడ్డాయి. వీటిలో దీర్ఘచతురస్రాకార, వృత్తాకార చిత్రాలు, అగ్ని ఆచారాల అవశేషాలు ఉన్నాయి. ఈ కుండలు మహాభారత కాలం నాటి దుస్తులు, పాత్రల వర్ణనలతో సరిపోలుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ ప్రదేశంలో జరిపిన తవ్వకాల్లో మౌర్య మాతృదేవత తలగా భావించే 400 క్రీ.పూ. నాటి విగ్రహం లభించిందని పురావస్తు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గుప్తుల నిర్మాణ శైలికి చెందిన మట్టి గోడలు, స్తంభాలు, లోహశాస్త్రానికి సంబంధించిన కొలిమిలు, ఇవి రాగి, ఇనుము ముడి పదార్థాల వాడకాన్ని సూచిస్తున్నాయి. సూదులు, దువ్వెనలు, అచ్చులు వంటి ఎముకలతో తయారు చేయబడిన ఉపకరణాలు భారతదేశంలో మొదటిసారిగా ఈ రూపంలో కనుగొనబడ్డాయి. త్రవ్వకాల్లో లభించిన ఇతర ఆధారాలలో శక్తి, భక్తి సంప్రదాయాలతో ముడిపడి ఉన్న శివ-పార్వతిల టెర్రకోట విగ్రహాలు ఉన్నాయి. ఆ కాలం నాటి వాణిజ్య, సౌందర్య సంప్రదాయాలను ప్రతిబింబించే శంఖం గాజులు, అర్ధ-విలువైన రాతి పూసలు. వేద, ఉత్తరవేద కాలాల మతపరమైన ఆచారాలను నిర్ధారించే 15 కి పైగా యజ్ఞ కుండ్లు బయటపడ్డాయి.తవ్వకం సమయంలో ఒక మానవ అస్థిపంజరం కూడా బయటపడింది. దీనిని పరీక్ష కోసం ఇజ్రాయెల్‌కు పంపారు. ఈ తవ్వకం రాజస్థాన్ మాత్రమే కాకుండా మొత్తం ఉత్తర భారతదేశం, ప్రాచీన చరిత్రను అర్థం చేసుకోవడానికి కొత్త దిశను అందిస్తుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇప్పటికే ఎ ఎస్ ఐ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు ఒక నివేదికను సమర్పించింది. ఈ ప్రాంతాన్ని జాతీయ పురావస్తు రక్షిత ప్రాంతంగా ప్రకటించే అవకాశం ఉంది.

# అమ్మో..! విశాఖలో ఎగిరే పాము.. మీరెప్పుడైనా చూశారా..?

విశాఖపట్నం: విశాఖలో అరుదైన పాము కనిపించింది. డాల్ఫిన్స్ నోస్ నేవల్ క్వార్టర్స్‌లో ఓ ఇంటిపై కదులుతూ ఉంది. అయిదవ అంతస్తులు నెమ్మదిగా పాకుతూ ఉండడాన్ని గమనించి ఆ కుటుంబం హడాలెత్తిపోయింది. అయితే మొదట్లో అది జెర్రీ లాంటి జీవి అని అనుకున్నారు.. ఎందుకంటే ఆ పాము పరిమాణం చిన్నదిగా ఉండడం.. దాంతోపాటు శరీరంపై నలుపు, ఎరుపు, బంగారు వర్ణంలో చారలు ఉండడంతో.. కాస్త దగ్గరగా చూసారు. దీంతో అది పాము అనుకుని నిర్ధారించుకొని హడలెత్తిపోయారు. వెంటనే పాములు పట్టే నేర్పరి అయిన నాగరాజుకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన నాగరాజు.. ఆ పామును సేఫ్‌గా రెస్క్యూ చేశాడు.. సమీపంలోని చెట్లపై విడిచిపెట్టాడు. దీంతో ఆ కుటుంబం ఊపిరి పీల్చుకుంది. విషయం ఆ నోట ఈ నోట పాకింది. దీంతో రెండు అంతస్తుల మేడపై ఉన్న ఈ పామును చూసేందుకు జనం తరలివచ్చారు.



గతంలో ఎన్నడూ ఇటువంటి పామును వాళ్లు చూడకపోవడంతో ఆసక్తిగా తిలకించారు. 'సహజంగా ఈ పాములు ఒకే వాతావరణానికి అలవాటు పడతాయి.. ఏ ప్రాంతంలో కనిపిస్తాయో.. అటువంటి వాతావరణంలోనే వాటిని విడిచి పెట్టాలి.. చెట్లపైనే ఎక్కువగా వాటి ఆవాసం.. ఇవి మనిషి ప్రాణాలకు హాని తలపెట్టే అంత విషపూరితం కావు.. ఎక్కడైనా ఇటువంటి పాములు కనిపిస్తే సమాచారం ఇవ్వండి' అని కోరాడు స్నేక్ క్యాచర్ నాగరాజు.ఈ పాము శాస్త్రీయ నామం క్రిసోపెలియా ఆర్నాటా. దక్షిణ, ఆగ్నేయాసియాలో కనిపించే తేలికపాటి విషపూరితమైన పాము. దీనిని బంగారు చెట్టు పాము, బంగారు ఎగిరే పాము అని కూడా పిలుస్తారు. సరీసృపాలలో చాలా జీవులు పాకుతూ ఉంటాయి. దాదాపు పాముల జాతులన్నీ పాకుతూ కదలికలు చేస్తూ ఉంటాయి. అయితే ఈ పాము మాత్రం.. ఎత్తైన భవనం గాని.. చెట్టు గాని ఎక్కి.. అక్కడ నుంచి మరో చోటకి ఎగురుతుంది.ఈ పాముకు రాత్రిపూట సంచరించడం సహజ లక్షణం. తన శరీరాకృతిని ఒక చోట నుంచి మరో ప్రాంతానికి దూకేలా.. ఎగిరేందుకు మలుచుకుంటూ వెళుతుంది. ఒక్కో సమయంలో చెట్టుకొమ్మకు వేలాడుతూ కనిపిస్తుంది. చెట్టు పైకి పాకుతూ ఎత్తైన ప్రాంతం నుంచి మరోచోటకి దూకే ప్రయత్నం చేస్తుంది.ఇండియా, శ్రీలంక, ఫిలిప్పీన్స్, చైనా దేశాల్లో ఈ పాములు కనిపిస్తాయి. ఇవి ఒక చెట్టుపై నుంచి మరో చెట్టుపైకి ఎగురుతాయి. ఇవి దాదాపు 100 మీటర్ల దూరం వరకు ఎగరగలవు. ఎక్కువగా ఆహారం కోసమే ఒక చెట్టు పైనుంచి మరో చెట్టుకు దూకుతాయి. ఈ పాములు బల్లులు, కప్పలు, పక్షులు, ఎలుకలను తింటాయి. ఈ పాములు వాటి తోకను ల్యాండింగ్ గేర్‌గా ఉపయోగించుకుంటాయి. దూకిన తరువాత చెట్టు కొమ్మల మీద ముందుగా తోకను తాకిస్తాయి. అయితే గాలిలో ఇవి తమ దిశను మార్చుకోలేవు. ఒకే దిశలోనే దూకుతాయి. ఎక్కువగా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటిలో కొన్ని వివిధ రంగుల్లో ఉంటాయి. ఈ పాములు రెండు అడుగుల నుంచి నాలుగు అడుగుల వరకు పొడవు ఉంటాయి. ఇది విషపూరిత సర్పమే అయినప్పటికీ మనుషుల ప్రాణానికి హాని తలపెట్టినంత విషం ఉండదు. ఆహారం కోసం, శత్రువుల నుంచి రక్షించుకోవడం కోసం మాత్రమే ఇవి ఎదురుదాడి చేస్తుంటాయి.

# Devotees resume pulling chariots in Puri



Amid renewed enthusiasm, devotees on Saturday resumed pulling the chariots of Lord Balabhadra, Devi Subhadra and Lord Jagannath, after the Rath Yatra in Puri was halted on June 27 night.The chariots were scheduled to reach Gundicha temple, considered the aunt's place of the deities, by the evening of Friday. But they had to be stopped on Grand Road as Lord Balabhadra's Taladwaja chariot got stuck while negotiating a turn, preventing the other two from advancing.The chariots with deities inside were kept on the road overnight amid tight security.Amid chanting of 'Jai Jagannath', the chariot pulling began again around 10 am on Saturday, after conducting the morning rituals.Thousands of devotees who spent the night in the holy town, joined in large numbers in chariot pulling amid sounds of gongs and conches.The chariots are now advancing towards the Gundicha temple, around 2.6 km away from the 12th-century Jagannath temple.Officials said that over 600 devotees were treated at different hospitals in Puri after becoming ill during the Rath Yatra on Saturday.While many of them were injured due to jostling, more than 200 people fainted in the hot and humid weather conditions.An estimated one million devotees reached Puri for the annual Rath Yatra, officials said adding that the weather was favourable on Saturday even though there was light rain.It is believed that mere touch of the chariot would confer the compassion of Lord Jagannath on devotees.The annual Rath Yatra is being held amid unprecedented security arrangements with the deployment of around 10,000 personnel of Odisha Police, the central armed police force, NSG and others.The police have made all arrangements for the smooth conduct of Rath Yatra, DGP Y B Khurania had said adding that over 275 AI-enabled CCTV cameras were installed to keep a watch on the crowd.

# Move to bring NRC through backdoor

"It is a sinister move to bring NRC (National Register of Citizens) through the backdoor," said Trinamool Congress leader Derek O'Brien on Saturday about the special intensive revision of electoral roll announced by the Election Commission.Questioning the timing of the drive, the Trinamool Congress, at a press conference here, said the INDIA bloc parties will take up the issue both inside and outside Parliament.The Election Commission last Monday issued instructions to carry out a Special Intensive Revision in Bihar to weed out ineligible names and ensure all eligible citizens are included in the electoral roll, allowing them to exercise their franchise in the polls slated later this year.Amid allegations of voter data being fudged to help the BJP, the exercise also introduces complete transparency in the process of addition or deletion of electors in the rolls. The last intensive revision for Bihar was conducted in 2003."Why is this exercise being suddenly done right now?" O'Brien asked rhetorically at the press conference."We have evidence as to why it is being done now. It is because the latest internal survey of the BJP for Bengal shows 46-49 seats for the BJP in the state's assembly polls (early next year). In their desperation to attempt to change things you do such things," he claimed."It's a sinister move to bring NRC through the backdoor," alleged the TMC Rajya Sabha parliamentary party leader.He added that INDIA bloc parties will take up the issue both inside and outside Parliament. "We are all on the same page on this. We will not wait for Parliament to start. This cannot wait," O'Brien said.On Friday, the Communist Party of India (Marxist) wrote to the poll panel on the special intensive revision of electoral rolls in Bihar and urged it to abandon the exercise.In a letter to Chief Election Commission Gyanesh Kumar, CPI(M) Politburo member Nilotpal Basu stated that while review of electoral rolls is a normal and routine process, the proposals appear to be putting a major part of the responsibility for inclusion or deletion from the electoral rolls is being imposed on the voters themselves.After Bihar, the Election Commission will carry out a similar review of electoral rolls by the end of this year in five states going to polls in 2026.The terms of the legislative assemblies of Assam, Kerala, Puducherry, Tamil Nadu and West Bengal are ending in May-June next year.

# No need for socialism in India, secularism not core of our culture: Union Minister Chouhan



Union Agriculture Minister Shivraj Singh Chouhan on Friday said "there is no need for socialism in India", adding "secularism is not the core of our culture".Chouhan's remarks assume significance as the RSS on Thursday called for reviewing the words 'socialist' and 'secular' in the preamble of the Constitution, saying they were included during the Emergency and were never part of the Constitution drafted by B R Ambedkar. Addressing an event organised at New Delhi on 50 years of the Emergency, RSS general secretary Dattatreya Hosabale said, "The preamble of the Constitution Baba Saheb Ambedkar made never had these words. During the Emergency, when fundamental rights were suspended, Parliament did not work, the judiciary became lame, then these words were added."Speaking at a programme held in Varanasi to mark 50 years of the Emergency, Chouhan said, "'Bharat mein samajwad kee zaroorat nahi hai... Dharmanira peksh hamaaree sanskrti ka mool nahin hai aur issliye is par zaroor vichaar hona chaahiye' (There is no need for socialism in India... 'Secular' is not the core of our culture and hence, this must be deliberated upon)," he said.In indirect support to the RSS' call to review the words "socialist" and "secular" in the Preamble of the Constitution, Union minister Jitendra Singh on Friday also said any right-thinking citizen will endorse it because everybody knows that these words were not part of the original Constitution written by Dr Bhim Rao Ambedkar.Recalling the days of the Emergency, Chouhan said in order to save her power, the then Prime Minister Indira Gandhi imposed Emergency in the country."There was no threat to external security nor was there any threat to internal security. The only threat was to the prime minister's chair, hence, on the night of June 25, 1975, the Emergency was declared in the country without holding a cabinet meeting," the Union minister said.Veteran Samajwadi Party (SP) leader Rajendra Chaudhary slammed the BJP and the RSS for suggesting that the words 'socialist' and 'secular' in the Constitution's Preamble could be done away with."These statements merely prove that the RSS and BJP don't believe in democracy and are making attempts to weaken the Constitution," Chaudhary told PTI.UP Congress chief Ajay Rai told PTI, "Such statements in fact validate what we have been saying for long that the RSS and BJP don't have any faith in the Constitution. This country belongs to all. The Congress will protect the Constitution at all costs."Chouhan said he was only 16 years old when the Emergency was promulgated and he was also arrested and taken to jail under Defence of India Rules."Even today, I get goosebumps remembering those dark days. During the Emergency, if there was a frenzy to demolish houses at Turkman Gate, the public was crushed by bulldozers. If anyone protested, they were riddled with bullets. It was not bullets fired on the public, it was the murder of the Constitution," Chouhan recalled.The Union minister said there was neither any appeal, nor "vakeel" (lawyer), nor "daleel" (argument) and alleged that it was murder of the Constitution."All civil rights were suspended. Putting a lock on the freedom of the press is murder of the Constitution, reducing the rights of the court, making it ineffective -- it was murder of the Constitution."Making the entire country a prison -- this was the murder of the Constitution. All opposition parties and even students were put in jails. The Congress is the killer of the Constitution," he said.The senior BJP leader took a dig at Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi and without naming him alleged that the Congress does not have the right to keep a copy of the Constitution."Those dark days are still remembered. Dictatorship is in the DNA of the Congress. Those who roam around with a copy of the Constitution in their hands will have to answer, he said.Chouhan said if the Congress wants to learn democracy, it should learn from Prime Minister Narendra Modi."The Bharatiya Janata Party respects the spirit of democracy but for what Congress did, I am repeating again that they should rub their nose and apologise to the country that they had committed this historical mistake," he said."Prime Minister Narendra Modi strongly believes in democracy and that is why the work of celebrating Constitution Day in independent India was done by Prime Minister Modi. Democracy is in the nature of the Bharatiya Janata Party," Chouhan said.

# Act of 'revenge': Three arrested for 'poisoning' tigress, 4 cubs in Karnataka



The death of a tigress and her four cubs in this district has turned out to be a case of apparent revenge by a man whose cow was preyed upon by wild animals, Forest authorities said on Saturday.Three people, including the owner of the dead cow sprayed upon with poison and consumed by the wild cats, were arrested on Saturday in connection with the incident that happened in the Hugyam forest range of Male Mahadeshwara Hills, police said.The big cats were found dead on Thursday, and subsequent investigation revealed they were poisoned. The incident had created a furore in the state.The breakthrough came after the carcass of a poisoned cow belonging to Maada alias Maaduraju was found.According to Forest officials, Maaduraju was reportedly enraged after his cow named 'Kenchi' was killed upon by wild animals.To avenge the loss, he sprayed poison on the cow's carcass. His friends Konappa and Nagaraju too were allegedly part of the conspiracy.The tigress, which had initially feasted on the dead cow, later returned with her cubs to feed on it again and died after ingesting the poison, Forest sources said.All three suspects have been taken to Meenyam-based 'Aranya Bhavan' in Hanuru Taluk for further interroga tion.During the investigation, Maaduraju's father Shivanna approached the police claiming that he was responsible for the death of the big cats.However, he was let off after the investigation revealed his son's alleged involvement.The incident had triggered widespread public outrage and political blame games, with the opposition BJP accusing the government of "negligence" in protecting wildlife.While Chief Minister Siddaramaiah had indicated action after receiving a report on the matter, State Forest Minister Eshwar Khandre had said no one will be spared.According to the latest report of the National Tiger Conservation Authority (NTCA), Karnataka has 563 tigers, the second highest in the country after Madhya Pradesh.

# Greater Noida: High Rise Society Residents Complain About Power Cut, Guards Beat Them With Sticks

Residents of a high-rise complex in Greater Noida faced violence after complaining about a power cut, officials reported. The incident occurred on Thursday night at Ecovillage-1 society. A viral video shows guards and staff hitting residents with sticks. Another clip captures men punching and kicking residents near a child.According to police, the residents were upset due to hours-long power outages. They approached the maintenance staff for answers but received none, leading to a heated argument. The situation escalated when the maintenance staff and security guards turned violent.A resident, who was attacked, recounted that there was no electricity for two to three hours. "The electricity didn't come for two to three hours. The maintenance staff was not picking up our calls, so we went downstairs. When we went there, some other residents were already trying to get answers. As we were talking, some members of the maintenance staff began punching us. One man held my collar as other people hit me with sticks. I was also slapped...my entire body is swollen. My children were crying in the corner," he said.Four individuals from the maintenance team have been apprehended by authorities. They are identified as Ravindra, Sohit, Sachin Kuntal, and Vipin Kasana.



# Bengaluru-Chennai Expressway: Get Ready To Pay Toll Fees - Know How Much Here



The unofficial entry and exit on the 70-km Karnataka segment of the Bengaluru-Chennai Expressway will soon end as the National Highways Authority of India (NHAI) is gearing up to collect toll charges.Thus ending free access for daily commuters. The stretch, unofficially opened in February, runs from Hoskote to Kolar Gold Fields (KGF) and is the first expressway in Karnataka.Motorists will now have to pay ?150 for a one-way trip and ?225 for a return journey for cars, while heavy vehicles could be charged up to ?520 (one-way) and ?780 (round trip), according to a report in The Times of India.The expressway features three interchanges-Malur, Bangarpet, and Bethamangala-where tolls will range between ?55 and ?150, depending on the entry and exit points. An NHAI official told the English daily that the Ministry of Road Transport and Highways (MoRTH) has already notified tolling for this stretch, and collection will begin once administrative formalities are completed.NHAI officials stated that tolling will begin after procedural formalities are completed and local authorities are notified.Full expressway completion delayed to June 2026 (originally August 2025) due to construction delays in Andhra Pradesh (91 km) and Tamil Nadu (94 km).Karnataka portion (76 km) operational since December 2024.?20 crore allocated to upgrade 18 km of connecting roads for better expressway access.Speed limit: 120 km/h for cars; NHAI has implemented safety measures after multiple fatal accidents."The road is designed for a speed of 120 kmph for cars. We've implemented road safety measures and jurisdictional police have stepped up enforcement," said an NHAI official.Though the full 261-km expressway-spanning Karnataka (76 km), Andhra Pradesh (91 km), and Tamil Nadu (94 km)-was initially slated for completion by August 2025, delays have pushed the deadline to June 2026. Currently, only the Karnataka portion is operational, attracting 2,000 to 2,500 vehicles daily.To improve access, NHAI has allocated ?20 crore to upgrade 18 km of connecting roads near the Bengaluru-Kolar highway, which is expected to boost traffic once completed. Safety Concerns and Restrictions Despite a ban on two-wheelers, autorickshaws, and tractors, illegal bike usage has raised safety concerns, with several fatal accidents reported due to speeding. NHAI has enforced stricter measures, including a 120 km/h speed limit for cars and increased police patrols. Once tolling begins, the expressway- a ?17,000-crore greenfield project-will enter its next phase, promising faster travel and economic growth along the Bengaluru-Chennai corridor.

# Stop Disrespectful Tone Towards Khamenei If Trump Wants Deal: Iran Tells US



Iranian Foreign Minister Abbas Araghchi criticised Donald Trump's recent comments, labelling them as "disrespectful and unacceptable." Trump claimed he had saved Iran's Supreme Leader, Ayatollah Ali Khamenei, from an "ugly and ignominious death." Araghchi urged Trump to adopt a more respectful tone towards Khamenei and to stop alienating his supporters.The foreign minister expressed that the Iranian people do not appreciate threats and insults. He highlighted their resilience by stating that they forced the Israeli regime to seek protection against Iranian missiles. This statement came after the US conducted strikes on three Iranian nuclear sites last weekend, joining Israel in targeting Iran's nuclear programme during a 12-day conflict that began on June 13.

Trump's Claims and Reactions

Donald Trump, reacting to Khamenei's remarks following the conflict with Israel, posted on Truth Social. He suggested that Iran's leadership could achieve more through diplomacy rather than hostility. Trump questioned why Khamenei falsely claimed victory over Israel when it was untrue, emphasising that as a man of faith, Khamenei should not lie.Trump further asserted that he knew Khamenei's location during the conflict and chose not to let Israel or the US military harm him. He claimed to have saved Khamenei from a dire fate without expecting gratitude. Trump warned that significant damage would have occurred if the attack had proceeded.

Sanctions and Future Actions

In response to Khamenei's statements, Trump announced he had halted efforts for sanctions relief for Iran. He stated that he was working on removing sanctions to aid Iran's recovery but stopped after receiving what he described as a hostile statement from Khamenei. The sanctions remain in place, impacting Iran significantly.Trump also mentioned he would consider military action against Iran if its uranium enrichment reached concerning levels. Speaking at the White House, he affirmed his willingness to strike Iran again if necessary.

Khamenei's Defiance

Ayatollah Khamenei responded defiantly by claiming Iran had retaliated against the US by attacking a major base in Qatar following US airstrikes. He declared that Iran would never surrender to American pressure.The ongoing tensions between the US and Iran continue to escalate with these exchanges. Both sides remain firm in their positions, leaving little room for diplomatic resolution at present.

# India Urges Merit-Based Assessment As US Tightens Visa Rules With Social Media Checks




The Centre has stated that it believes all US visa applications submitted by Indian nationals should be assessed purely on merit.The Ministry of External Affairs (MEA) made the comments on Thursday in response to new guidelines issued by the US Embassy, which require visa applicants to disclose their social media handles.While acknowledging that immigration policies fall within the sovereign jurisdiction of each country, the Indian government urged that its citizens' visa applications be evaluated on a merit-based system."Visa and immigration decisions are part of the sovereign functions of any nation. However, we have taken note of the guidelines issued by the US Embassy that require applicants to provide details of their social media accounts," MEA spokesperson Randhir Jaiswal said.He further assured that the Indian government is working to protect the interests of its nationals and remains in contact with the US on matters related to consular affairs.Under the new guidelines, individuals applying for F, M, or J category non-immigrant visas to the US are now required to make their social media profiles publicly accessible for screening purposes. The F and M visa categories relate to students, while the J category pertains to exchange visitors.Applicants must also list all social media usernames used on any platform over the past five years in the DS-160 visa application form.According to the US Embassy, this level of scrutiny is deemed necessary to verify an applicant's identity and eligibility for entry under American law.Failure to provide the requested social media information could result in the refusal of the visa and render the applicant ineligible for future applications.The US Embassy clarified that the requirement to provide social media details has been in place for both immigrant and non-immigrant visa applications since 2019.These updated measures are part of a broader immigration clampdown initiated by US President Donald Trump. As part of the tightened immigration stance, individuals entering the US unlawfully may face imprisonment and deportation.The crackdown has sparked protests in cities such as Los Angeles, where demonstrators have voiced opposition to the actions of Immigration and Customs Enforcement (ICE) officers.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# నిప్పులు చెరిగిన హాజెల్‌వుడ్.. ఆసీస్ ఘన విజయం!




వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా విజయంతో ప్రారంభించింది. బ్రిడ్జ్‌టౌన్ వేదికగా శుక్రవారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్ టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(5/43) ఐదు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. నాథన్ లయన్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం ఎస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్.. జూలై 3 నుంచి ప్రారంభం కానుంది.

# శుభ్‌మన్ గిల్ కాదు.. టీమిండియా ఓటమికి అతనే బాధ్యుడు: ఆకాష్ చోప్రా




ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ బాధ్యుడని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. యువ సారథి శుభ్‌మన్ గిల్‌ను ఇప్పుడే నిందించడం సరికాదని అభిప్రాయపడ్డాడు. హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు అడిగిందల్లా బీసీసీఐ, సెలెక్టర్లు ఇచ్చారని, కానీ ఫలితాలు మాత్రం సానుకూలంగా లేవని చెప్పాడు. గంభీర్ పనితీరును ప్రశ్నించాల్సిందేనన్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ విజయం సాధించకపోతే.. గంభీర్‌పై మరిన్ని విమర్శలు వస్తాయని తెలిపాడు. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ గెలిచిన భారత్.. ఆ తర్వాత జరిగిన రెండు సిరీస్‌ల్లో ఘోర ఓటమిని చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 3-1తో కోల్పోయింది. ఈ ఓటములతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు గంభీర్ సూచనలతోనే రిటైర్మెంట్ ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మెరుగైన విజయాలు సాధించినా.. టెస్ట్‌ల్లో ఆశించిన ఫలితాలను అందుకోలేకపోతుంది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. గంభీర్ పనితీరును ప్రశ్నించాడు. 'బాగా ఆడితే మెచ్చుకోవడం.. విఫలమైతే విమర్శలు గుప్పించడం భారత క్రికెట్ సూత్రం. అయితే ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ ఓటమికి నేను శుభ్‌మన్ గిల్‌ను నిందించలేను. ఎందుకంటే అతను ఇప్పుడే కెప్టెన్ అయ్యాడు. అతనికి కొంత సమయం ఇవ్వాలి. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాత్రం చాలా ఒత్తిడి ఉంది. అది రోజు రోజుకు పెరుగుతోంది. కోచ్‌గా అతని పర్యవేక్షణలోని టీమిండియా టెస్ట్ క్రికెట్, రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోంది. కోచ్‌గా గంభీర్‌కు టెస్ట్‌ల్లో ఆశించిన ఫలితాలు దక్కలేదు. బంగ్లాదేశ్‌పై రెండు టెస్ట్‌లు, ఆస్ట్రేలియా ఒకటి మాత్రమే గెలిచాడు. న్యూజిలాండ్‌తో మూడు, ఆస్ట్రేలియాతో మూడు, ఇంగ్లండ్‌తో ఒక మ్యాచ్ ఓడిపోయాడు. వరుసగా పరాజయాలను ఎదుర్కొంటున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో మాత్రం కోచ్‌గా గంభీర్ ప్రదర్శన మెరుగ్గా ఉంది. జట్టు కూడా బాగా ఆడుతోంది. కానీ టెస్ట్ క్రికెట్‌లో మత్రం సానుకూల ఫలితాలు రావడం లేదు. ఇంగ్లండ్‌తో సిరీస్ విషయంలోనూ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ సిరీస్ గెలవకపోతే.. గంభీర్ పని తీరుపై విమర్శలు వస్తాయి. ఈ సిరీస్‌ను భారత్ గెలవాలని నేను కోరుకుంటున్నా. అయితే గంభీర్ కోరిన ప్రతీది సెలెక్టర్లు, బీసీసీఐ చేసింది. ఎలాంటి ఆటగాళ్లు కావాలంటే అలాంటి ప్లేయర్లను సెలెక్టర్లు ఇచ్చారు. కాబట్టి గంభీర్ విజయాలు అందించాల్సి ఉంది. ఈ విషయంలో ఎలాంటి సాకులకు ఆస్కారం లేదు.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.

# మరో థ్రిల్లర్‌తో వస్తోన్న ప్రియమణి



ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు వెబ్‌సిరీస్‌లతో కెరీర్ ను ఫుల్ స్పీడులో నడుపుతున్నారు హీరోయిన్ ప్రియమణి. ది ఫ్యామిలీ మెన్, భామా కలాపం వెబ్ సిరీస్ లతో తనదైన నటనతో మెప్పించిన ప్రియమణి, రీసెంట్ గా ఆఫీసర్ ఆన్ డ్యూటీ అనే యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ లో నటించి బ్లాక్ బస్టర్ ను అందుకున్నారు. ఇప్పుడు తాజాగా ప్రిమయణి ప్రధాన పాత్రలో మరో వెబ్ సిరీస్ చేస్తోన్నారు. అదే గుడ్ వైఫ్. జులై 4 నుంచి జియో హాట్‌స్టార్ లో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషలు సహా ఏడు భాషల్లో గుడ్ వైఫ్ రిలీజ్ అవుతోంది. ఈ సిరీస్ లో ప్రియమణితో పాటూ సంపత్ రాజ్, రేవతి, ఆరి అర్జునన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రీసెంట్ గా గుడ్ వైఫ్ సిరీస్ కు సంబంధించిన ట్రైలర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. గుడ్ వైఫ్ లో ప్రియమణి తరుణిక అనే తల్లి పాత్రలో నటిస్తున్నారు. అప్పటివరకు ఇద్దరు పిల్లలకు తల్లిగా ఉన్న ప్రియమణి సడెన్ గా కోర్టు రూమ్ లోకి లాయర్ గా మారడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. గుడ్ వైఫ్ లో ప్రియమణికి భర్త పాత్రలో సంపత్ రాజ్ నటించగా, ఆయన స్కామ్ లో చిక్కుకుని అరెస్టవుతారు. భర్త అరెస్ట్ తో తరుణిక లైఫ్ ఒక్కసారిగా మారిపోతుంది. తన భర్తను కాపాడుకోవడానికి భార్య ఏం చేసింది? అసలామె లాయర్ గా ఎలా మారింది? ఈ ఒంటరి పోరాటంలో తరుణిక విజయం సాధించిందా? అసలు ఆమె భర్త అరెస్ట్ వెనుక ఇంకేదైనా కారణముందా లాంటి ప్రశ్నలు చాలా ఉన్నప్పటికీ ట్రైలర్ ఈ సిరీస్ పై ఆసక్తిని కలిగించింది. అమెరికన్ సిరీస్ ది గుడ్ వైఫ్ కు రీమేక్ గా ఈ సిరీస్ తెరకెక్కుతుండగా, నటి, డైరెక్టర్ రేవతి దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. గుడ్ వైఫ్ రీమేక్ గా తెరకెక్కుతున్నప్పటికీ ఇందులో కోర్టు సీన్స్, డ్రామా చాలా స్పెషల్ గా ఉండటంతో పాటూ ఇండియన్ నేటివిటీకి తగ్గట్టు చేసిన కొన్ని మార్పులు సిరీస్ కు ప్లస్ కానున్నాయి. ఇందులో ప్రియమణి లీడ్ రోల్ లో నటిస్తున్నప్పటికీ ఆమె అలా కనిపించకుండా, చాలా నేచురల్ గా ఒక సాధారణ కుటుంబంలోని భార్య, తన భర్త ఓ కేసులో ఇరుక్కుంటే ఏం చేస్తుందో అలానే కనిపిస్తూ చాలా సెటిల్డ్ గా నటించినట్టు అర్థమవుతుంది. జులై 4న ఈ సిరీస్ రిలీజ్ కానున్నప్పటికీ ఇంకా గుడ్ వైఫ్ కు కావాల్సినంత హైప్ రాలేదు. కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత మెల్లిగా సిరీస్ పై అందరికీ ఆసక్తి పెరుగుతుంది.

# ప్రతీ రోజూ రాత్రి అది ఉండాల్సిందే!



తెలుగు చిత్ర పరిశ్రమలో తన అందంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో నిధి అగర్వాల్ కూడా ఒకరు. సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచమైన నిధి అగర్వాల్, ఆ తర్వాత పలు సినిమాల్లో నటించారు. కానీ నిధి అగర్వాల్ నటించిన సినిమాల్లో రామ్ సరసన చేసిన ఇస్మార్ట్ శంకర్ తప్ప మిగిలినవేవీ తనకు మంచి విజయాల్ని తెచ్చిపెట్టింది లేదు. నిధి కెరీర్లో సక్సెస్ రేట్ తక్కువ ఉన్నప్పటికీ అమ్మడికి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు బాగానే వస్తున్నాయి. ప్రస్తుతం నిధి చేతిలో రెండు భారీ పాన్ ఇండియా ప్రాజెక్టులున్నాయి. అందులో ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటిస్తున్న హరి హర వీరమల్లు కాగా, రెండోది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన నటిస్తున్న ది రాజా సాబ్. ఈ రెండు సినిమాలపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఈ రెండు భారీ ప్రాజెక్టులు త్వరలోనే ఆడియన్స్ ముందుకు రానున్నాయి. ఇదిలా ఉంటే నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారనే విషయం తెలిసిందే. రెగ్యులర్ గా ఏదొక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకునే నిధి తాజాగా ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు. తనకు ప్రతీ రోజూ రాత్రి మర్డర్ మిస్టరీ సినిమాలు చూసే అలవాటుందని, కొత్త కంటెంట్ దొరకడం లేదని, ప్లీజ్ కొన్ని సినిమాలను చెప్పమని, ఏ భాషైనా పర్లేదని పోస్ట్ చేశారు. నిధి అగర్వాల్ షేర్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, నిధి పోస్ట్ కు నెటిజన్లు క్రేజీ గా కామెంట్స్ చేస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ఇప్పుడు తన కెరీర్లో సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటివరకు తను చేసిన సినిమాలు ఎలా ఉన్నా సరే, తన నుంచి రాబోయే రెండు సినిమాలు మాత్రం ఆడియన్స్ ను అలరించి, పెద్ద సక్సెస్ అవాలని కోరుకుంటున్నారు. ఈ రెండూ సినిమాలూ సక్సెస్ అయితే నిధి కెరీర్ కొత్త మలుపు తిరగడం ఖాయం.

# 'ఘాటీ ' అనుష్క కెరీర్‌ని డిసైడ్ చేస్తోందా!



భాగమతితర్వాత స్వీటీ అనుష్కకు సరైన సక్సస్ పడలేదు. అంటే అనుష్క సక్సస్ చూసి ఏడేళ్లు అవుతుంది. భాగమతి తర్వాత అనుష్క సినిమాలు చేసింది కూడా రెండు..మూడు చిత్రాలే. అందులో ఒకటి సైరా నరసిహారెడ్డిలో గెస్ట్ రోల్ లో కనిపించింది. నిశబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మాత్రం ఉమెన్ సెంట్రిక్ చిత్రాలు. కానీ వాటి ద్వారా అనుష్క సాధించింది ఏం లేదు. అవి రెండు చెప్పుకోవడానికి లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు తప్ప అవి బాక్సాఫీస్ వద్ద రాణించని చిత్రాలు గానే మిగిలిపోయాయి. థియేటర్లోకి ఎంత వైలెంట్ గా వచ్చాయో అంతకు మించి సైలెన్స్ గా వెళ్లిపోయాయి. ఈ మధ్యలో అనుష్క కెరీర్ పై రకరకాల ప్రచారం జరిగింది. సినిమాలకు రిటైర్మెంట్ ఇచ్చేస్తుందని...పెళ్లి చేసుకుని బెంగుళూరులో స్థిరపడిపోతుందని...మళ్లీ యోగా టీచర్ గా బాధ్యతలు తీసుకునే ఛాన్స్ ఉందని ప్రచారంలోకి వచ్చింది. కానీ వాటన్నింటిని బ్రేక్ చేస్తూ ఘాటీకి కమిట్ అయింది. అలాగే మాలీవుడ్ లో కత్నార్ అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఘాటీ మొదలైన నాటి నుంచి ఆ చిత్రం పూర్వవ్వడానికి ఎంత సమయం పట్టిందో తెలి సిందే. ఈ సినిమాపై ఇంత వరకూ ఎలాంటి బజ్ లేదు. రిలీజ్ కు ఇంకా నెల రోజుల సమయం కూడా లేదు. జూలైలో ఘాటీ రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత అనుష్క పరిస్థితి ఏంటి అంటే? తెలుగులో కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు. అవకాశాలు రాక చేయలేదా? లేక వచ్చినా వద్దనుకుంటుందా? అన్న సందేహం నడుమ అనుష్క డిసైడ్ అయ్యే సమయం ఆసన్నమైంది అన్న మరో వార్త తెరపైకి వస్తోంది. ఘాటీ రిలీజ్ తర్వాత తెలుగులో కొనసాగాలా? ఇతర భాషలపై దృష్టి పెట్టాలా? అన్న అంశంపై ఓ నిర్ణయం తీసుకోనుందిట. కత్నార్‌తో అనుష్క మాలీవుడ్లో ఎంట్రీ ఇస్తోన్న నేపథ్యంలో అక్కడే కొన్నాళ్ల పాటు సీరియస్ గా సినిమాలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM